నిబంధనలకు నీళ్ళు..

- జోరుగా మినరల్ మోసం
- ఇష్టానుసారంగా ప్లాంట్లు
- దెబ్బతింటున్న ప్రజల ఆరోగ్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

శుద్ధిజలం (మినల్‌వాటర్) విక్రయాల్లో దోపిడీకి అడ్డుఅదుపు లేకుండా పోతోంది. మినరల్ వాటర్ పేరిట విక్రయిస్తున్న నీటి శుద్ధి ప్రామిణికలకు పాటించారా..? శుద్ధి చేసిన నీరేనా...? అనేది లేచ్చాల్సిన అధికారులు అటువైపుగా దృష్టి సారించకపోవడంతో సందులు, గోందుల్లో ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా సురక్షితం కాని నీటిని రక్షిత మంచి నీరు అంటూ విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు వ్యాపారస్తులు. ఈ విషయం ఎక్కడి వరకూ వచ్చిందంటే పురపాలిక, నగర పాలిక ప్రాంతాలతో పాటు మండలాల్లో ఏర్పాటు చేసిన మినరల్ ఆర్ఒ ప్లాంట్లు సంఖ్య ఎంత అనే విషయం ప్రభుత్వ అధికారుల వద్ద లెక్కలు కూడా లేనంత..!

జిల్లాలోని 31 మండలాల్లో దాదాపుగా 200 నుంచి 240 వరకు ఆర్ఒ ప్లాంట్లు ఉన్నట్లు అంచనా... ఇక అర్బన్ పరిధిలో ఒక చిత్తూరు నగరపాలికలోనే నగరపాలక సంస్థ నిర్వహణలో 17, ప్రైవేట్ ఆర్ఒ ప్లాంట్లు 15కు పైగా ఉన్నాయి. జిల్లాలోని నగరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు వంటి ప్రాంతాల్లో మరో 40కి పైగా మినరల్ వాటర్ ప్లాంటున్నాయి. ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేసిన వారు సొంతగా బోరు ఏర్పాటు చేసి సురక్షిత నీటిని ఆర్ఒ ప్లాంట్‌కు కనెక్ట్ చేసి శుద్ధి చేసిన సురక్షిత నీటిని విక్రయించాలి. అయితే కొందరు కనీస నిబంధనలు పాటించకుండా ఇళ్లలో సైతం మిని ఆర్ఒ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. అనేక చోట్లు ఎలాంటి నిబంధనలు పాటించక ట్యాంకుల ద్వారా నీటిని సంపుల్లో నింపుకొని కొన్ని రసాయనాలు కలిపి కలుషతంగానే ఉన్న నీటిని సురక్షిత నీరుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

నిబంధనలకు నీళ్ళు..

ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలంటే ఐఎస్ఐ అనుమతి తప్పనిసరి. నిబంధనల మేరకు ప్రాంగణం, అందులో కెమిల్, మైక్రో బయాలజీ ల్యాబ్ ఏర్పాటు ఉండాలి. రోజువారి నీటి నాణ్యత పరీక్షించి నెలకోసారి గుర్తింపు పొంది ల్యాబ్‌లో ఆర్ఒ ప్లాంట్ సరఫరా చేస్తున్న నీటిని పరీక్ష చేయించాలి. ఈ నివేదికలను సమర్పించడంతో పాటు ఏడాదికోసారి ఆర్ఒ ప్లాంట్‌ను సక్రమంగా నిబంధనలకు అనుగుణంగా నడుపుతున్నట్లు ధృవీకరణ పత్రం పొందాలి. మినరల్స్, ప్రోటీన్స్‌కు సబంధించిన కెమికల్స్ వేయాలి, ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలి. ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు, కొనసాగింపు కోసం నగరపాలిక, పురపాలిక కమిషనర్, పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అనుమతులు తీసుకోవాలి.

తాగునీరు సురక్షితమేనా..?

మార్కెట్‌లో వాటర్ బాటిల్ లీటరు రూ. 20, అర లీటరు రూ. 10, వాటర్ ప్యాకెట్ రూ.2, క్యాన్ వాటర్ రూ .25లకు విక్రయిస్తున్నారు. అయితే ఆ నీరు సురక్షితమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. క్యాన్ వాటర్ కొనుగోలు చేసి ఇళ్లలో రెండు రోజులు ఉంచితే నీరు రంగు మారడంతో పాటు పురుగులు పడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. ఆ నీటిని తాగడం వలన ప్రజలు అనేక రకాల రోగాల భారిన పడుతున్నారు. మినరల్ వాటర్ పేరిట ఏర్పాటు చేసి ఆర్ఒ ప్లాంట్స్ విషయంలో ప్రభుత్వ అధికారులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకొని ప్రజలకు సురక్షితమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవడంతోపాటు నిబంధనలు పాటించిన వారిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

రైతు మేలు కోరేది ఎవరు..?

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఐదేళ్ళుగా రైతును నిలువునా ముంచారంటూ అధికార కూటమి ప్రభుత్వం.. ఆరు నెలల్లో ఏ మాత్రం రైతుకు మేలు జరగలేదంటూ ప్రతిపక్ష వైఎస్సార్‌సిపీ.. రైతుల మెప్పు పొందెందుకు నిరసనలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అయితే నాటి వైసిపి, నేటి కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేసిన మేలేమిటో తెలియజేప్పే ప్రయత్నం చేయడం లేదంటూ రైతులు విసిగిపోతున్నారు. జిల్లాలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందడం లేదు. ఏనుగుల దాడులు, ఏటా మామిడికి గిట్టుబాటు ధర లేదు, మ్యాంగో బోర్డు ఏర్పాటుకు బీజం పడలేదు. ఉద్యానవన పంటలకు గిట్టుబాటు ధర లేదు. దీంతో రైతులు ధరలు లేక పెట్టిన పెట్టుబడి సైతం చేతికి అందక రోడ్లుపై మామిడి, టమోటా పంటలు పారబోయాల్సి వస్తోంది.

పాలకుల నిర్లక్ష్యం రైతుల పాలిటశాపంగా మారుతోంది. అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందంటూ వైసిపి కలెక్టరేట్ ఎదుట శుక్రవారం నిరసన చేసి జేసికి వినతిపత్రం అందజేసింది. అయితే అదే రోజు గత ఐదేళ్ళ కాలంలో వైసిపి రైతుల కోసం ఏం చేసిందంటూ తెలుగుదేశం బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్‌డిఒకు వినతిపత్రం అందచేసింది. ఇలా పోటా పోటీ నిరసనలు కాదు గిట్టుబాటు ధర, పెట్టుబడి సాయం అందక అల్లాడుతున్న తమ బాగుకోసం ఆలోచించాలని రైతులు కోరుతున్నారు. భూ సమస్యల పరిష్కారం పేరిట నిర్వహిస్తున్న సదస్సులు 208 రెవెన్యూ గ్రామాల్లో 16,954 వివిధ రకాల రెవెన్యూ సమస్యలు వచ్చాయి. నీటి ఆయకట్టు సంఘాల ఎన్నికలు శనివారం జరిగాయి. జిల్లాలోని 220 నీటి ఆయకట్టు సంఘాలున్నాయి. ఇందులో 49,030 ఓటర్లన్నారు, 220 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరిగాయి. 2,521 మందిని ఎన్నికల సిబ్బందిని నియమించారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులు నీటి ఆయకట్టు సంఘం ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికార, ప్రతిపక్షం జిల్లాలోని రైతుల బాగు కోసం పెట్టుబడుల సాయం, మ్యాగో బోర్డు ఏర్పాటు, సహకార రంగం బలోపేతం, ఏనుగుల దాడుల నుండీ పంటలు నష్టపోకుండా చర్యలు, మామిడి, టమోటా వంటి ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లాలోని రైతాంగం కోరుతోంది.

అధ్వానంగా మారిన రోడ్లు

వర్షాల వలన బురదమయమైన గ్రామీణ రోడ్డు

ప్రజాశక్తి- విజయపురం (నగరి):

మున్సిపల్, మండల పరిధిలోని రోడ్లు అధ్వానంగా మారాయి. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో రహదారులన్నీ దెబ్బతిన్నాయి. ఎక్కడ చూసినా కంకర తేలి, గుంతలు పడి, బురదమయమైన దారులే కనిపిస్తున్నాయి. రోడ్లపై వర్షపు నీటితో నిండిన గుంతలు కుంటలను తలపిస్తున్నాయి. ఇక గ్రామాల్లో అయితే రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కిలోమీటర్ల మేర దారులు అధ్వానంగా తయార్వడంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. అభివృద్ధి లేదు.. రోడ్లు అధ్వానంగా ఉన్నాయంటూ గతంలో ప్రచారాలు సాగించిన కూటమి పార్టీల నేతలు.. ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా.. వారికి రోడ్ల గుంతలు కనిపించడం లేదు. రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన కూటమి నేతలు.. అవన్నీ మాటలకే పరిమితమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను కూడా చూపడం లేదు. డబ్బుల్లేవు.. గల్లాపెట్టె ఖాళీ అంటూ కొత్త పల్లవి అందుకుంటున్నారు. కీళపట్టు, నగరి ఇందిరమ్మ కాలనీ, ముడిపల్లి, తడుకుపేట, నెత్తంకండ్రిగ, వీకేఆర్‌పురం గ్రామాలకు వెళ్లే రహదారుల్లో గుంతలు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు లోనౌతున్నారు. ఇప్పటికైనా స్పందించి దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని కోరుతున్నారు.

ప్రజలపై విద్యుత్ భారం తగ్గించాలి

పలమనేరులో..

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు విద్యుత్ కార్యాలయం ముందు శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ట్రూ ఆఫ్ చార్జీలు, ఎలక్ట్రిక్ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరుతో ఆదాని విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీలు పెంపు తగ్గించేవరకు ఉద్యమిస్తామని తెలిపారు. ప్రజలు ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు పెంచినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ బాదుడే బాదుడు అని రాష్ట్రంలో ప్రచారం చేసి వారు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై ఛార్జీల పేరుతో రూ.17వేల కోట్లు భారం మోపడం దారుణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ముగ్గురు కార్యకర్తలు పోగొట్టుకున్న చరిత్ర సిపిఎంది అని గుర్తుచేశారు. అలాంటి సమరశీల పోరాటం కాకముందే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను ప్రజలపై భారం తగ్గించాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వలన రైతులు పేదలపై భారీ స్థాయిలో విద్యుత్ భారం పడుతున్నదని, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపడం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ఆదాని ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈనెల భారీగా పెరిగిన విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ధర్నాలో సిపిఎం నాయకులు రాజా, జయంతి, ఈశ్వరయ్య, అంజి, సుధాకర్, లక్ష్మయ్య, ధనలక్ష్మి, సరోజమ్మ, హారిక పాల్గొన్నారు.

వి కోటలో..

వి కోట : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ ఛార్జీలు, ట్రూ అఫ్ ఛార్జీలు తగ్గించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి ఆధ్వర్యంలో శనివారం వి కోట మండలం భారత్ నగర్‌లో కరెంటు బిల్లులను దగ్ధం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన ట్రూ ఆఫ్ చార్జీలు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

నీటి సంఘాల ఛైర్మన్లు ఏకగ్రీవం



బంగారుపాళ్యంలో..

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి విజయ్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని ఏడు చెరువులకు గాను ఎన్నికలకు జరిగాయని, గుంతూరు వీరప్పనాయిని చెరువు అధ్యక్షులు వాసుదేవ నాయుడు, ఉపాధ్యక్షులు చిట్టిబాబు, మొగిలి గౌను చెరువు అధ్యక్షులు ధనంజయ నాయుడు, ఉపాధ్యక్షులు ఢిల్లీ నాయుడు, జంబువారిపల్లి వెంకటప్ప నాయిని చెరువు అధ్యక్షులు రవీంద్ర నాయుడు, ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి, బలిజపల్లి కామాక్షమ్మ చెరువు అధ్యక్షులు కోదండ నాయుడు, ఉపాధ్యక్షులు సదాశివయ్య, బలిజపల్లి చీకలచెరువు అధ్యక్షులు వేమన్న, ఉపాధ్యక్షులు వెంకట ముని, తుంబపాశం కొత్తచెరువు అధ్యక్షులు మురళీమోహన్, ఉపాధ్యక్షులు రాజమాణిక్యం, మహాసముద్రం పెద్దచెరువు అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పులిందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు తెలిపారు.

పెద్దిరెడ్డి సొంతూరులో మూడు వైసీపీకి..

చిత్తూరు జిల్లాలో 220 సాగునీటి సంఘాలుండగా.. శనివారం జరిగిన ఎన్నికల్లో 216 చోట టీడీపీ సానుభూతిపరులకు ఏకగ్రీవమయ్యాయి. పెద్దిరెడ్డి సొంతూరు, పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలంలో మాత్రం ఆరు సాగునీటి సంఘాల్లో టీడీటీ– వైసీపీ ఒప్పందం ప్రకారం సగం సగం పంచుకున్నాయి. మూడు టీడీపీ వాళ్లు, మరో మూడు వైసీపీ వాళ్లు ఏకగ్రీవం చేసుకున్నారు. తవణంపల్లె మండలం తొడతర చెరువుకు దరఖాస్తుదారుడు నీటి తీరువా చెల్లించకపోవడంతో అక్కడ ఎన్నికను వాయిదా వేశారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని బైరెడ్డిపల్లి పెద్ద చెరువు అధ్యక్షులుగా బివి.దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రఘువప్ప, కడపనత్త పెద్దచెరువు అధ్యక్షులుగా ఆర్.మంజునాథ్ గౌడు, ఉపాధ్యక్షులు జి.మనోహర్శెట్టి, టీసీ నెంబర్లను ఆయకట్టుదారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరిని టిడిపి మండల అధ్యక్షులు బిఎం.కిషోర్ గౌడ్ శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

సోమల: గ్రామ పరిధిలో ఎగువ కాలువ, దిగువ కాలువకు ఛైర్మన్‌గా వరదం వెంకట రమణ, వైస్ ఛైర్మన్ ఇడగట్టు పెద్దబ్బ, ఇరికిపెంట చెన్న పట్నం చెరువు ఛైర్మన్ గల్లా బోస్ జ్ఞానేశ్వర్, వైస్ ఛైర్మన్ జి.గౌతమ్, ఆవులపల్లి పరిధిలో మల్లవానికుంట ఛైర్మన్ గా బి.భాస్కర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ వై.శంకర్ రాజు ఎన్నికయ్యారు.

పెద్దపంజాణి: ఎస్‌డిటి రమేష్, ఆర్ఐ రాకేష్, ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. చలమంలళం చెరువు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌గా నాగమ్మ, రసుల సాహెబ్, రాయలచెరువు రాజారెడ్డి, వెంకటరెడ్డి, బ్రాహ్మణపల్లి చెరువుకు నటరాజ్ గౌడ, రంగప్ప, హనుమాన్ చెరువుకు నవీన్ కుఆర్, గోపాలప్ప, బాలమ్మ చెరువుకు సుబ్రమణ్యం, శివరాజు, అమ్మాల్లా చెరువుకు మొగిలిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శంకర్రావు పేట చెరువుకు నందగోపాల్, నగేష్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు: మండలంలోని తూగుండ్రం చెరువు ఛైర్మన్ వెంకటేష్ నాయుడు, వైస్ ఛైర్మన్ జ్యోతి శాంతకుమార్, అంబోధరపల్లె చెరువు ఛైర్మన్ లక్ష్మీపతి నాయుడు, వైస్ ఛైర్మన్ సింగారం, వేల్కూరు చెరువు ఛైర్మన్ అచ్యుతానంద రెడ్డి, వైస్ ఛైర్మన్ నవీన్, వరత్తూరు చెరువు ఛైర్మన్ షణ్ముగం రెడ్డి, వైస్ ఛైర్మన్ రామచంద్ర నాయుడు, ఎల్లాపల్లి చెరువు ఛైర్మన్ రవీంద్ర నాయుడు, వైస్ ఛైర్మన్ కుమార్, నెల్లేపల్లి చెరువు ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, వైస్ ఛైర్మన్ మోహన్, వీరక నెల్లూరు చెరువు ఛైర్మన్ విజయన్, వైస్ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం శెటి, గంగాధర నెల్లూరు చెరువు ఛైర్మన్ లోకనాథ నాయుడు, వైస్ ఛైర్మన్ రాజేశ్వరి, వేపంజేరి పెద్ద చెరువు ఛైర్మన్ చిన్న స్వామి రెడ్డి, వైస్ ఛైర్మన్ నాగలక్ష్మి, మహాదేవ మంగళం చెరువు ఛైర్మన్ వెంగమ నాయుడు, వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డిలు ఎన్నికైయ్యారు.

వీకోట: మండల పరిధిలో మూడు మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించి సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. వీకోట కేశవులు, సి ఎల్లాగరం చంద్రశేఖర్ రెడ్డి, బైరుపల్లి సుధాకర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ధీరజ్, సోము, తిప్పాచారి అభినందించారు.

గుడిపల్లి: మండలంలోని ఓఎన్.కొత్తూర పెద్ద చెరువు అధ్యక్షులు బేటప్ప నాయుడు, ఉపాధ్యక్షులుగా ప్రభ దేవరాజులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా పిఆర్ ఏఈ మురళి, మండల తహశీల్దార్ సీతారాం, ఇరిగేషన్ ఏఈ సంధ్య, టిడిపి నాయకులు బాబు నాయుడు, ఆర్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విజయపురం: మండలంలోని 12 చెరువులకు శనివారం నిర్వహించిన సాగునీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవం అయినట్టు తహశీల్దార్ కిరణ్ తెలిపారు. ఆలపాకం పెద్దచెరువు ఛైర్మన్ రవిచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ మోహన్‌రావు, మాధవరం చెరువు ఛైర్మెన్ ముద్దుకృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ ధనపాల్, ఆలపాకండ్రిగ చెరువు ఛైర్మన్ ఢిల్లీనాయుడు, వైస్‌ఛైర్మన్ లక్ష్మయ్య నాయుడు, బూచివానత్తం చెరువు ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు, వైస్ ఛైర్మన్ రాజేంద్రన్, కళియంబాకం ఛైర్మన్ గాలి రమేష్, వైస్ ఛైర్మన్ మల్లీశ్వరి, పన్నూరు చెరువు ఛైర్మన్ రఘునాథరెడ్డి, వైస్‌ఛైర్మన్ జాన్ జయసింగ్, కోసలనగరం ఛైర్మన్ రాఘవయ్య, వైస్ ఛైర్మన్ రాజేంద్ర నాయుడు, గురుస్వామి చెరువు ఛైర్మన్ కృష్ణమ నాయుడు, వైస్ ఛైర్మన్ జానకిరామ నాయుడు, కేవీపురం చెరువు ఛైర్మన్ వేణుగోపాల నాయుడు, వైస్ ఛైర్మన్‌గా సుశీలత, మంగళం చెరువు ఛైర్మన్‌గా సుబ్రహ్మణ్యంరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా రాజేంద్రరాజు, ఆమగుంట చెరువు ఛైర్మన్ ధర్మారెడ్డి, వైస్ ఛైర్మన్‌గా కాంచన, విజయపురం చెరువు ఛైర్మన్ ఉషారాణి రాఘవరాజు, వైస్‌ఛైర్మన్ సుబ్రహ్మణ్యంరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా డీఈఈ సుబ్బరాయుడు, ఎంపీడీవో రమణప్రసాద్, ఏఈఈ ఇరిగేషన్ ప్రశాంత్, పీఆర్ఎఈఈ వీరభద్రం, ఏవో రజినీకుమారి, ఎంఈవో హరిప్రసాద్ శర్మ, ఈవోపీఆర్డీ రాజేంద్ర, వెటర్నరీ అధికారులు వరప్రసాద్, మూర్తి, ఏఈలు ఏళుమళై, హరిప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో..

వెదురుకుప్పం: మండలంలో నాలుగు నీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. మాంబేడు చెరువుకు ఛైర్మన్ ఈశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ వెంకటయ్య మండడి, టికెఎం పురం చెరువు ఛైర్మన్ కేసువులు, వైస్ ఛైర్మన్ మునిరత్నం రెడ్డి, వేణుగోపాలపురం చెరువు ఛైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోవిందయ్య, బుచ్చిరెడ్డి కండ్రిగ చెరువు ఛైమ్రన్ దామోదర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ నారాయణరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నీటి సంఘం ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లను టిడిపి జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు.

ఎస్ఆర్ పురం: స్థానిక తహశీల్దార్ లోకనాథ పిళ్లై, ఎస్సై సుమన్, ఇరిగేషన్ ఏఈ రవి నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ఆరు చెరువులకు సాగునీటి ఎన్నికలు జరిగాయి. ములూరు చెరువు అధ్యక్షులుగా ఉమాపతి, రాజపెరుమాలక్క చెరువు అధ్యక్షులు మునెమ్మ, ఎన్ఆర్ పురం చెరువు అధ్యక్షులు రవి, పుల్లూరు చెరువు అధ్యక్షులు రమేష్ , ఆరిమాకుల కోన చెరువు అధ్యక్షులు బుల్లెట్ బాబు, దేవళం చెరువు అధ్యక్షులుగా రామిరెడ్డి ఎన్నికయ్యారు. ఎంపీడీవో మురళీమోహన్, వ్యవసాయ అధికారి నర్మదా పాల్గొన్నారు. అనంతరం ఎన్నికైన అధ్యక్షులను టిడిపి మండలాధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, గంధమనేని రాజశేఖర నాయుడు ఘనంగా సన్మానించారు.

రొంపిచర్ల: పులిచెర్ల మండలంలో శనివారం ఎన్నికలు నిర్వహించగా అన్ని చెరువులకు గాను టిడిపి మద్దతుదారులే ఏకగ్రీవమయ్యారు. దిన్నెపాటి చెరువుకు అధ్యక్షురాలుగా రాధ, వెంకట్‌రెడ్డి చెరువు అధ్యక్షులుగా రామనాథం, కోనేటి చెరువుకు అధ్యక్షులుగా అరుణాచలం నాయుడు, పెరమడుగు చెరువుకు అధ్యక్షులుగా అర్జున్, రామసముద్రం చెరువుకు అధ్యక్షులుగా సురేంద్ర నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రొంపిచర్ల మండలంలో పెద్దమల్లెల కదిరప్ప నాయన చెరువుకు అధ్యక్షులుగా ఎన్.గురునాథం, గౌనిచెరువు అధ్యక్షులు పి.వెంకటరమణ, వెంకట్రాయుని చెరువుకు అధ్యక్షులుగా డి.సురేంద్ర చౌదరి, నడింపల్లి నాయినచెరువుకు బి.రఘునాథ్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి మండల అధ్యక్షుడు ఉయ్యాల రమణ, మదన్మోహన్, వి.రెడ్డప్ప రెడ్డి, ఏ.నరసింహులు, వి.మాధవరెడ్డి, దుస్స వెంకట రమణారెడ్డి, కె.ద్వారకనాథరెడ్డి, ఆర్.హరికృష్ణ అభినందనలు తెలియజేశారు.

సదుం : మండల పరిధిలో నీటి వినియోగదారుల అసోసియేషన్ ఎన్నికలు చెరుకువారిపల్లి మినహా 5 చెరువులకు ఏకగ్రీవంగా ప్రశాంతంగా ముగిసాయి. సదుం సీతచెరువుకు అధ్యక్షురాలుగా సిరన్నగారి పద్మావతమ్మ, ఉపాధ్యక్షులుగా పసుపులేటి వేణుగోపాల్, తాడిగుంటపాలెం పించాఆనకట్ట సిస్టం చెరువుకు అధ్యక్షులు నాగప్పగారి వెంకట రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా వై.రామాంజులు, తిమ్మానాయనపల్లి చిక్కరాయ చెరువుకు అధ్యక్షులుగా కాగితాల బసప్ప, ఉపాధ్యక్షులుగా తోటి వినోద్, వ్యాసప్ప చెరువుకు అధ్యక్షులుగా పాదం వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా కె..గోవిందు, పాలమంద రెడ్డి చెరువుకు అధ్యక్షులుగా టి.మల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వై.మల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చెరుకువారిపల్లిలోని అయ్యావాని చెరువు ఎన్నికల విషయంలో ఓటర్ లిస్టులో గందరగోళం ఏర్పడడంతో ఇటు తెలుగుదేశం నాయకులు, వైసీపీ నాయకులు వాగ్వాదం జరిగి ఎన్నిక తీవ్ర జాప్యం జరిగింది. మండల తహశీల్దార్ మారూఫ్ హుస్సేన్, సిఐ రాం భూపాల్ రెడ్డి, సదుం సబ్ ఇన్స్పెక్టర్ షేక్ షావలి ఓటర్లతోనూ ఇరు పార్టీ నాయకులతో మాట్లాడి ఎన్నికల ప్రక్రియను కొన సాగించారు. కానీ ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు పేర్లు ప్రకటించక పోవడం గమనార్హం.



కుప్పంలో..

వి కోటలో..

కుప్పం టౌన్: కుప్పం పట్టణంతోపాటు మండల పరిధిలో 8 చెరువులకు గాను అధికారులు ఎన్నికలు నిర్వహించారు. పట్టణ పరిధిలో గుల్లేపల్లి చెరువు అధ్యక్షులుగా రవి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, పరమసముద్రం అధ్యక్షులు ప్రతాపసింహా, ఉపాధ్యక్షులు సోమశేఖర్, మండల పరిధిలోని పెద్దవంక చెరువుకు అధ్యక్షులు దేవరాజ్, ఉపాధ్యక్షులు పెరుమాళ్, దాసేగౌనూరు అధ్యక్షులుగా వెంకటాచలం, ఉపాధ్యక్షులు సౌభాగ్యలక్ష్మి, మన్నారువంక అధ్యక్షులు సుభాష్, ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, మోద్దులవంక అధ్యక్షులు కృష్ణప్ప, ఉపాధ్యక్షులు మునుస్వామి, పటాలమ్మ చెరువు అధ్యక్షులుగా హనుమంతు, ఉపాధ్యక్షులు శివాజీ, పిబి నత్తం అధ్యక్షులుగా వెంకటేష్, ఉపాధ్యక్షులు సులోచనను ఎన్నుకోవడం జరిగింది. డిఎస్‌పి పార్థసారథి, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం పర్యవేక్షణతో ఎన్నికలు సజావుగా జరిగింది.



గుడిపల్లిలో..

రామకుప్పం: రామకుప్పం చెరువు ఛైర్మన్‌గా పద్మనాభ రెడ్డి, వైస్ ఛైర్మన్ సిద్ద గౌడు, విజాలాపురం శ్రీనివాసులు రెడ్డి, అప్పన్న గౌడు, గొరివి మాకులపల్లిలో శ్రీనివాసులు, కృష్ణప్ప, సింగసముద్రంలో ప్రమీలగిరిరాజు, కృష్ణప్ప, ఎస్.గొల్లపల్లిలో గంట్లప్ప గౌడు, మురుగేష్, కెంచనబల్లలో దామోదరం, మునిరత్నం, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

పలమనేరు: మండలంలోని పెంగరగుంట కౌండిన్య ప్రాజెక్టు సాగు నీటి సంఘం కమిటీ అధ్యక్షులు జయప్రకాష్, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని టిడిపి నాయకులు సన్మానించి సత్కరించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: కార్వేటినగరం మండలం ఆర్‌కెవిబిపేట గ్రామం టిడిపి నాయకులు ప్రభుత్వ విప్, నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను చెన్నైలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాగా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంగల్‌రాయులు, ఢిల్లీబాబు రెడ్డి నాగభూషణం రెడ్డి, సతీష్, ముని పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో విజిలెన్స్ దాడులు

దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి- పుంగనూరు: పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణంలో విజిలెన్స్ దాడులు నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వి.జ్యోతి తెలిపారు. ఈపిఓఎస్ మెషిన్‌లో ఉన్న స్టాక్ నిల్వలు, గోడౌన్‌లో ఉన్న స్టాకు బ్యాలెన్స్ ను తనిఖీ చేశారు. పట్టణంలోని పుడమి కిషాన్ మార్ట్, సంకల్ప ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈపీఓఎస్ మిషన్ స్టాక్, గోడౌన్ స్టాకు తేడా ఉన్న కారణంగా రూ.49356లు స్టాకు విలువచేసే నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. డీలర్లు స్టాక్ నిలువలను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. డీలర్లు నిర్వహణలో ఎవరైనా ఫిర్యాదు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. విజిలెన్స్ అధికారులు ఎస్పీ కరీముల్లా షరీఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎరువులు దుకాణాలను తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.

మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక అవార్డులు

ప్రజాశక్తి- పుంగనూరు: భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం జరగనుంది. ఇప్పటి వరకు ప్రభుత్వాలు మాత్రమే చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తొలిసారిగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ శనివారం ప్రకటనలు తెలిపారు.
సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3, 2025న రాష్ట్ర మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు, సన్మాన కార్యక్రమం చేపడుతామన్నారు. ప్రత్యేక పురస్కారాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లా నుండి ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను (ప్రభుత్వ, ప్రైవేట్) ఎంపిక చేసి పార్టీ ఆధ్వర్యంలో వారిని సత్కరించి జ్ఞాపిక అందించే మహత్తర కార్యక్రమం చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ పురస్కారం కోసం మహిళా ఉపాధ్యాయులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. వాట్సాప్ నంబర్ 96422 66666కి మెసేజ్ చేయాలని తెలిపారు.

జవాను కుటుంబానికి పరామర్శ

ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం మండలం అడవి ములకలపల్లి గ్రామవాసి పొన్నుస్వామి భారత సైన్యంలో జవానుగా పనిచేస్తూ అనారోగ్య రీత్యా మృతి చెందినట్టు వారి కుటుంబసభ్యుల ద్వారా తెలిసింది. జవాను మృతదేహాన్ని భారత సైన్యం శనివారం వారి స్వగ్రామానికి చేర్చారు. జవాను మృతితో గ్రామం విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్.మునిరత్నం జవాను మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు

అంతర్రాష్ట్ర రహదారికి మహర్దశ

నెరవేరనున్న ఐదేళ్ల కళ

చిత్తూరు- గుడియాత్తం రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజాశక్తి- యాదమరి: చిత్తూరు - గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి మరమ్మతు పనులను శనివారం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గం రూపురేఖలను మారుస్తున్నారు ఎమ్మెల్యే. పూతలపట్టు నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతమైన యాదమరి మండలంలో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శనివారం మండలంలోని కాశిరాళ్ళ గ్రామం వద్ద చిత్తూరు - గుడియాత్తం రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కలెక్టర్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఐదేళ్ల కళ నెరవేరిందని ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదమరి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకూ మాట నిలబెట్టుకోవడం జరిగిందని, రూ.7.10 కోట్లతో యాదమరి రోడ్డు పనులు చేపడుతున్నామని, వీలైనంత త్వరగా యాదమరి - గుడియాత్తం రోడ్డును నిర్మిస్తామన్నారు. తన జీవితంలో మొట్టమొదటి కేసు ప్రజలపక్షాన ప్రజాసమస్యలపై పోరాడుతుంటే నమోదు అయిందని, దానికి తాను ఏమాత్రం భయపడకుండా పోరాటం సాగించినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. యాదమరి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానంటూ ఆయన హామీ ఇచ్చారు. డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలపరిచేందుకు అవసరమైన పరిశ్రమలు తీసుకొస్తానని, అందుకు కావాల్సిన ప్రతిపాదనను తయారు చేయడం జరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో వేస్తున్న రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మూడు సంవత్సరాల వరకు మరమ్మతు బాధ్యతలు గుత్తేదారే చూసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా పరిశీలించాలని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మండలంలో అధ్వానంగా ఉన్న పంచాయతీ రోడ్లకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మండల పరిధిలోని పార్టీ రైతుల అధికంగా ఉండడంతో ఉపాధి పథకం కింద పాడి రైతులకు మరిన్ని గోకులాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఏపీడి సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ పార్థసారథి, ఎంపీడీవో వేణు, ఏపీవో బాల, పంచాయతీరాజ్ జైప్రసాద్ నాయుడు, తెలుగు ఏపీఎం ఈశ్వరమ్మ, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసులు, ఏఈ ఆది కేశవులు, కేశం పార్టీ అధ్యక్షులు మొరార్జి, కార్యదర్శి రవి, జనసేన అధ్యక్షులు కుమార్, ఓటివారిపల్లి సర్పంచ్ పత్తిపాటి భగవతి రాజేంద్ర నాయుడు, కాశిరాళ్ల సర్పంచ్ రాధా గోవర్ధన పాల్గొన్నారు.

వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా కోదండ రెడ్డి

ప్రజాశక్తి- శాంతిపురం : వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో శాంతిపురం మండల దండికుప్పం పంచాయతీ చౌడంపల్లికి చెందిన కె. కోదండ రెడ్డిని జిల్లా ఉపాధ్యక్షులుగా కోదండరెడ్డిని నియమించడం జరిగింది. కోదండ రెడ్డి ఇంతకు మునుపు శాంతిపురం మండల వైసిపి సమన్వయకర్తగా పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేశారని ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. కోదండ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని పార్టీ బలోపేతానికి అన్ని విధాల కష్టపడి పని చేసి రానున్న రోజుల్లో వైసిపినిను గెలిపించుకునే విధంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.

అల్లు అర్జున్ అరెస్ట్‌ను ఖండించిన ఆర్కేరోజా



ప్రజాశక్తి- విజయపురం (నగరి): నటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం పట్ల ఆమె స్పందించారు. ఏ చిత్రానికైనా నటీనటులు తమ చిత్రం ప్రమోషన్‌కి థియేటర్‌కి వెళ్ళడం ఇండస్ట్రీ సాంప్రదాయం, అలాగే అల్లు అర్జున్ కూడా తన చిత్రం పుష్ప-2 ప్రమోషన్ కోసం వెళ్ళటం నేరమా అని ప్రశ్నించారు. హీరో వస్తున్నారని ముందుగా సమాచారం ఇచ్చినప్పుడు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులది కాదా అన్నారు. భద్రతా వైఫల్యం వల్ల ఒక నిండు ప్రాణం బలికావడంలో అధికారుల నిర్లక్ష్యం లేదా అని ప్రశ్నించారు. జాతీయ అవార్డు గ్రహీత, జాతీయస్థాయి గుర్తింపు పొందిన గొప్ప నటుడు అల్లు అర్జున్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు పలు అనుమానాలకి దారి తీస్తోందన్నారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా దీపోత్సవాన్ని నిర్వహించారు. శనివారం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి పరిష్కరించుకొని ఆలయంలోని కొడిస్తంభంపై కార్తీకదీపం, ఆలయం చుట్టూ వెలిగించారు. అనంతరం ఆలయంలో వచ్చిన భక్తులకి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ ధర్మకర్త రామస్వామి శేఖర్ ముదలి, ఆలయ అర్చకుడు సుధీర్ శర్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

'విజయం'లో ఘనంగా క్రీడోత్సవాలు

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- చిత్తూరు టౌన్: నగరంలోని సుందరరాజపురం విజయం సిబిఎస్సి పాఠశాలలో శనివారం వార్షిక క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. మాక్‌డ్రిల్, లేమ్యూస్, కరాటే మొదలైన క్రీడలతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు హాజరయ్యారు. క్రీడలు మానసిక, శారీరక దృఢత్వం కోసం ఎంతగానో ఉపకరిస్తుందని ఆయన అన్నారు. యోగా, క్రీడలు, నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని దీని వలన మంచి జీవన శైలి ఏర్పడుతుందని తెలిపారు. క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించి ప్రోత్సహించారు. పాఠశాల అధ్యక్షులు డాక్టర్ తేజోమూర్తి మాట్లాడుతూ క్రీడల పట్ల ఉత్సాహం ఉన్న విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో తమ విద్యాసంస్థలు ముందుంటుందని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ శైలజామూర్తి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన క్రీడలను ప్రోత్సహించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దడంలో తమ వంతు కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జయంత్ ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధిపై అవగాహన సదస్సు

చిన్నపిల్లల శ్వాసకోశ వ్యాధి అవగాహన సదస్సులో వైద్యులు, వైద్య విద్యార్థులు

ప్రజాశక్తి- కుప్పం టౌన్: పిఇఎస్ ఆసుపత్రిలో చిన్న పిల్లల శ్వాస కోశ వ్యాధి సంక్రమణ అవగాహనా సదస్సును పిఈఎస్ వైద్యకళాశాలలో శనివారం కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వైద్యులచే చిన్నపిల్లల్లో తరుచుగా కలిగే శ్వాసకోశ ఇబ్బందులు, వాటి నివారణ చర్యలు గురుంచి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ శ్వాసకోశ సమస్యలను తాత్కాలిక, దీర్ఘకాలిక లక్షణాలను గమనించి చర్యలు తీసుకోవాలని, ఎక్కువ సేపు ఆయాసం, దగ్గు, నెమ్ము, పొట్ట ఎగరేయడం వంటి లక్షణాలను గమనించి వాటికీ అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించడం ద్వారా శ్వాసకోశ ఇబ్బందులు బయటపడుతుందని తెలిపారు. అలాగే చల్లని వాతావరణం, ఎలర్జీ బ్యాక్టీరియా వల్ల అధికంగా నిమోనియా ఇన్ఫెక్షన్ కలుగుతుందని, 7 సంవత్సరాల పిల్లలలో తరచుగా ఉబ్బసం వ్యాధివల్ల కలుగు లక్షణాలను కనుగొని వాటికీ తగు నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల వ్యాధి లక్షణాలు గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ రాజేంద్ర నాయుడు, రేడియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరమణ, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మోహన్ రూప, మత్తు వైద్యులు డాక్టర్ మోహన్, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వైద్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి ఆదినారాయణ

జాతీయ లోక్ అదాలత్‌లో

130 కేసులకు పరిష్కారం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరులో సీనియర్ సివిల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 130 కేసులు పరిష్కరించాబడ్డాయని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ తెలిపారు. జడ్జి ఆదినారాయణ మాట్లాడుతూ క్షణికావేశంలో జరిగిన సంఘటన వలన పలమనేరు పరిధిలోని కోర్టులలో సివిల్, క్రిమినల్ కేసులు, బ్యాంకు లోనుల విషయంలో, బిఎస్ఎన్ఎల్ కేసులు, అన్ని రకాల కేసులు సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గంగా ఎన్నుకొని న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు అందరు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, సీనియర్ న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, పోలీసు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 130 కేసులు పరిష్కారం కాగా ఇందులో 2 సివిల్ కేసులు,105 క్రిమినల్ కేసులు, 23 బ్యాంకు కేసులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మొత్తం రూ.73,84,193లు రికవరీ అయ్యినట్లు తెలిపారు.

ఏపీలో సైన్స్ అండ్ టెక్నాలజీ ల్యాబ్‌లను నెలకొల్పండి

కేంద్రానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థలకు సంబంధించి, ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం ద్వారానే యావత్ భారతదేశం ప్రగతి వైపు పయనిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలన్నీ పురోభివృద్ధి చెందాలంటే ఆంధ్రప్రదేశ్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ల్యాబ్‌లను నెలకొల్పాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ అకడమిక్ ఇన్స్టిట్యూషన్లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ రీసెర్చ్ లేబొరొటీలను, దేశంలో ఎన్ని ఏర్పాటు చేశారు, ఆంధ్రప్రదేశ్లో సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీలను నెలకొల్పారు, వాటికి వెచ్చిస్తున్న నిధులెంత వీటి వివరాలను కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దీనికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సానుకూలంగా స్పందించి, తనకు లేఖ ద్వారా సమాధానమిచ్చినట్లు శనివారం ఎంపీ మీడియాకు తెలిపారు. అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థలను స్థాపించి, ఏపీని అన్ని రకాల అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా పని చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే తాను సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీల వివరాలను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకున్నానని ఆయన చెప్పారు. ఇందుకు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తక్షణం స్పందించడం హర్షణీయమన్నారు.

విలేకర్లపై దాడులు అమానుషం

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై దాడులను కుప్పం విలేకరులు ఖండించారు. విలేకరులపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఆర్ఐకి వినతిపత్రాన్ని అందజేశారు. కడప జిల్లా సాగునీటి సంఘాల ఎన్నికల వార్తల సమీకరణకు వెళ్లిన విలేకరి, ఫోటో జర్నలిస్టులపై కొంతమంది దాడి చేయడం దారుణమన్నారు. భవిష్యత్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గానికి చెందిన విలేకరులు పాల్గొన్నారు.

జనవరి 10 నుండి 19 వరకు

వైకుంఠ ద్వార దర్శనాలు

అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు

టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి

ప్రజాశక్తి- తిరుమల

శ్రీవారి ఆలయంలో అత్యంత ప్రాముఖ్యమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వచ్చే ఏడాది జనవరి 10 నుండి 19వ తేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. భక్తులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది.

బొమ్మసముద్రానికి జాతీయ పురస్కారం

రూ.కోటి ప్రోత్సాహం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పురస్కారం అందుకుంటున్న సర్పంచ్ రఘు

పంచాయతీలే దేశానికి పట్టుకొమ్మలు అని నిరూపించేలా ఐరాల మండలం బొమ్మసముద్రం సర్పంచ్ రఘు మరోమారు రుజురు చేశారు. ప్రభుత్వ అధికారుల సహకారం సమన్వయంతో తన పంచాయతీని జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిపి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కోటి రూపాయలు ప్రోత్సహం అందుకొని సర్పంచ్‌లకు ఆదర్శంగా నిలిచారు. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ఉత్తమ పనితీరు చూపించిన పంచాయతీలను ప్రోత్సహించడానికి జాతీయ పంచాయతీ అవార్డులను ప్రదానం చేస్తోంది. 2022 సంవత్సరంలో ఈ అవార్డులను పునరుద్ధరించి, 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 9 స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నిమిత్తం ప్రారంభించారు.

జాతీయ పంచాయతీ అవార్డులు 2024

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా పంచాయతీల పనితీరును అంచనా వేయడం, పంచాయతీల మధ్య పోటీ భావనను ప్రోత్సహించడం ఈ అవార్డులకు పోటీలను బ్లాక్, జిల్లా, కేంద్రరాష్ట్ర పాలిత ప్రాంతం, జాతీయ స్థాయిలో నిర్వహించబడుతుంది. అన్ని పంచాయతీల పని తీరును 9 అంశాలపై ఆధారపడి ర్యాంకులు కేటాయిస్తారు. పేదరిక రహిత మరియు జీవనోపాధి మెరుగైన పంచాయతీ, ఆరోగ్యకరమైన పంచాయతీ, బాలల అనుకూల పంచాయతీ, జలసంపత్తి సరిపడా పంచాయతీ శుభ్రత, పచ్చదనం కలిగిన పంచాయతీ, స్వయం సమృద్ధి పొందిన పంచాయతీ మౌలిక వసతులు, సామాజిక న్యాయం, భద్రత కలిగిన పంచాయతీ, సుస్థిర పాలన కలిగిన పంచాయతీ, మహిళా అనుకూల పంచాయతీలు సంబందిత అంశాలపై పరిశీలిస్తారు.

ఐరాల మండలం బొమ్మసముద్రం పంచాయతీలో మొత్తం 1,682మంది జనాభా కలిగి 460 కుటుంబాలు కలిగి ఉండగా 851 మంది పురుషులు 831 మంది స్త్రీలున్నారు. ఈ పంచాయితీ సాధించిన విజయాలు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్స్ కార్డులు 100 శాతం పంపిణీ. ఆరోగ్య సేవలకు డిజిటల్ హెల్త్ ఐడెంటిటీ అందించుట, ప్రభుత్వ ఆరోగ్య పథకాల క్రింద ప్రయోజనాలను వినియోగించుటకు సులభతరం. ఇప్పటి వరకు 783 కార్డులు మంజూరు. మాతశిశుమరణాల రహిత పంచాయతీ గర్భిణీ స్త్రీలు ఆసుపత్రుల్లో ప్రసవించడం, ఇంటి ప్రసవాలు లేకుండా ఉండటం, నిపుణుల సహాయంతో ప్రసవ సమస్యలను తగ్గించుట, మహిళలకు సకాలంలో ప్రసూతి సేవల వినియోగాన్ని ప్రోత్సహించడం.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం

గర్భిణీ స్త్రీలకు, ప్రసవానంతర మహిళలకు ప్రత్యేక ఆహారం అందజేయటం. తల్లిపాలు ప్రోత్సహించి, పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటు. ఆహార ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పన. ఆహారం, ఆరోగ్య సేవల సమన్వయం చేయడం. గర్భిణీ మరియు ప్రసవానంతర తల్లులకు పోషక ఆహార పంపిణీ. పిల్లల కొలతలు (బరువు, ఎత్తు) నమోదు పిల్లల పెరుగుదలను సమర్థవంతంగా పర్యవేక్షించడం ద్వారా పోషక లోపాలను నివారణకు చర్యలు ఈ పంచాయతీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పారిశుధ్య నిర్వహణ, సకాలంలో వైద్యసేవలు అందించుట, ఆరోగ్య విషయాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంలో ఈ పంచాయతీ జాతీయ స్థాయిలో ముందంజలో నిలిచింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది అందరి సమిష్టి కృషికి నిదర్శనంగా ఈనెల 11న ఢిల్లీలో విజ్ఞాన భవన్‌లో గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ రఘు అవార్డును అందుకున్నారు.

ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి

- సుమిత్ కుమార్, జిల్లా కలెక్టర్

జాతీయ స్థాయిలో ఆరోగ్య పంచాయతీగా ఎంపిక కాబడి దీనదయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారంలో భాగంగా మొదటి కెటగిరీలో చిత్తూరు జిల్లా ఐరాల మండలం బొమ్మసముద్రం పంచాయతీ నిలిచినందుకు సంబంధిత అధికారులందర్నీ అభినందిస్తున్నట్లు, ఈ స్ఫూర్తి ని అలాగే కొనసాగించాలి కలెక్టర్ కోరారు.

ఆదర్శంగా తీసుకోవాలి

- సుధాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి

ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పంచాయతీలలో పారిశుధ్య పనులను పగడ్బందీగా నిర్వహిస్తున్నాం. ఐరాల మండలం బొమ్మసముద్రం పంచాయతీ జాతీయ స్థాయిలో అవార్డు రావడంలో గ్రామ పంచాయతీ కీలకపాత్ర పోషించింది. ఈ పంచాయతీని మిగిలిన పంచాయతీలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి.

విస్తృతంగా అవగాహన కల్పించాలి

-డాక్టర్ ప్రభావతి దేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేసే పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి అవగాహన కల్పించి వాటిని అనుసరించేలా చేయడంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విజయవంతమయ్యారు. ఈ సిబ్బందిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన అధికారులు కూడా పనిచేయాలి.

మరింత బాధ్యత పెరిగింది

- రఘు, సర్పంచ్ బొమ్మసముద్రం

బొమ్మసముద్రం పంచాయతీ జాతీయస్థాయిలో అవార్డు పొందడంలో గ్రామ పంచాయతీ ప్రధానంగా పారిశుద్ధ్యం నిర్వహణపై దృష్టి పెట్టాం. వైద్య ఆరోగ్యశాఖను సమన్వయం చేసుకుంటూ పనిచేశాం. ఈ అవార్డు రావడంతో మా బాధ్యత మరింత పెరిగింది.

మండలంలో పక్కాగా పారిశుధ్య పనులు జరుగుతున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

IN THE COURT OF THE DISTRICT JUDGE, CHITTOOR
O.S.No. 61 of 2017
Between:
Smt E.Jyothi ..Plaintiff
And:
Maddipatla Geethavani & another ... Defendants
SUIT SUMMONS TO DEFENDANT NO.2
To
SHAIK SHAJAHAN
S/o Late M.D. Ibrahim, Muslim, aged about 59 years, business, residing at D.No.15-1676, Lalugardens, Chittoor Town, Chittoor Mandal, Chittoor District (owner of the plaint schedule property)
Sir,
Take notice that in the above suit in OS No.61/2017 against you for refund of advance amount under the suit agreement dt.15-05-2014 The above said suit stands posted to **26-12-2024** for your notice and appearance before the said court, please be present at about **10.30 AM** on the said date either in person, or through an Advocate, failing which, the matter will be decided in your absence.
Hearing Date: 26-12-2024
Sd/-G.VASANTHA KUMAR
Advocate,Chittoor,Cell: 9440842465